



# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

23 ఫిబ్రవరి,2025 ఆదివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### ఉపాధ్యాయులు స్పష్టంగా పనిచేయడం

# హర్షణీయం

◆ మోడల్ స్కూల్ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్



**పెన్‌పహాడ్ ఫిబ్రవరి 22 (నవభూమి)** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే దిశలో ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు పటిష్టంగా పని పనిచేయడం హర్షించదగిన విషయమని మోడల్ స్కూల్ స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ అన్నారు.శనివారం పెన్ పహాడ్ మండలం అనాజిపురం మోడల్ స్కూల్ లో నిర్వహించిన 12వ వార్షికోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించినప్పుడే కన్న తల్లిదండ్రుల జన్మ సార్థకమవుతుందన్నారు. ఉపాధ్యాయుల బోధనలను విద్యార్థులు సరైన రీతితో అర్థం చేసుకున్నప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఆస్కారం ఉంటుందన్నారు. పదవ తరగతి.ఇంటర్మీడియట్ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉపాధ్యాయులకు. తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలని విద్యార్థులకు ఆయన సూచించారు.మండల నోడల్ ఆఫీసర్ డి.వస్రాంనాయక్..మాట్లాడుతూ..విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. అనంతరం వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన. వివిధ క్రీడలలో గెలుపొందిన విజేతలకు. ర్యాంకులు సాధించిన వారికి. దుర్గాప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను మెమొంటో శాలువాలతో ఉపాధ్యాయ సిబ్బంది సత్కరించారు.విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు పాటలు.డ్యాన్సులు .ఉపన్యాసాలు అందరిని ఆకర్షింప చేశాయి. అనాజిపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోడి లింగయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో..ఇమాంపేట.గడ్డిపల్లి. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు లక్ష్మీ ప్రసన్న. బి రమేష్. అనాజిపురం మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కే గురుచరణ్.ఉపాధ్యాయులు. కే సంపత్ కుమార్. వెంకన్న. గుర్రాల సోమయ్య. క్రాంతి కుమార్. సిహెచ్ వాసు. వీరారెడ్డి. రాజయ్య గౌడ్. లక్ష్మీనారాయణ. విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పూలే అంబేద్కర్ 5వ జాతర

# ముఖ్య నాయకుల సమావేశం

◆ టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శిరస్సునోల్ల బాలరాజు మాదిగ

**మహబూబ్ నగర్ ఫిబ్రవరి 22 (నవభూమి)** తేదీ 22/02/2025నాడు పూలే అంబేద్కర్ ఐదవ జాతర ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఎస్సీ కమిటీ హాల్ రైల్వేటేషన్ రోడ్ ఆవరణలో లినిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూలే అంబేద్కర్ జాతర వ్యవస్థాపక అధ్యక్షులు బోయపల్లి నరసింహులు, %వాన్రూా% జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ యాదగిరి నాయక్, మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కిందింటి కేశవులు హాజరు కావడం జరిగింది ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జాతర కమిటీ అధ్యక్షులు సిరిసనోల్ల బాలరాజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగిందిలి.ఏప్రిల్ చివరి వారంలో నిర్వహించే పూలే అంబేద్కర్ ఐదవ జాతర ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించుకోవడానికి నిర్వాహకులు సలహాలు సూచనలు మేరకు ఈ జాతరకు ప్రొఫెసర్ తో కళాకారులతో ఆటపాటలు మరియు జాతరను రాత్రి కాకుండా పగలుపూట నిర్వహించుకోవాలని అందరూ ఏకాభిప్రాయంతో తీర్మానించడం జరిగింది రెండవ సమావేశం ఈనెల 28వ తేదీ న నిర్వహిస్తామని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా %వాజ,ూ, దీజ%, మైనార్టీలు, మరియు వివిధ కుల సంఘాల నాయకులు అందరూ హాజరై జాతరను ఠిఘనంగా నిర్వహించుకోవడానికి మీ సలహాలు సూచనలు ఇవ్వాల్సిందిగా జాతర కమిటీ తరఫున ఉద్యమ నమస్కారాలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జాతర నాయకులు . లక్ష్మణ్, మాసయ్య, సింగపాగ జంగయ్య, పారు పల్లి వెంకటయ్య,కామారం నర్సింహులు.విద్యవతి, వాసు,మాలే హనుమంతు, రాందాస్ పెద్దింటి రాజు,బాల్ నరసింహ, రాములు, శ్యామ్, వెంకటయ్య, నరసింహులు, వెంకటయ్య



### 24న జర్నలిస్టుల

# చలో కలెక్టరేట్

◆ టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ పిలుపు

◆ సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 22:-** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న జిల్లా కలెక్టరేట్ల వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండీ ఆయూబ్ తెలిపారు. స్థానికంగా శనివారం ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. వెంకన్న, మనోజ్ ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24న కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి జర్నలిస్టులంతా హాజరుకావాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు, చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంత వరకు ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా జీవో 239 సమీక్ష, సవరణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదన్నారు. దీంతో జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు.జిల్లా వ్యాప్తంగా ఈనెల ఫిబ్రవరి 25 నుంచి మార్చి 25వరకు నెల రోజుల పాటు ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. 24న జరిగే చలో కలెక్టరేట్ కు జిల్లా నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు ఖాజా హమీదోద్దీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకన్న, మనోజ్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు మహేష్, జిల్లా నాయకులు ఖాజా నాజిమోద్దీన్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మంద సైదులు, జయరాజు, నక్క శ్రీను పాల్గొన్నారు.



## రాష్ట్ర ర్యాంకులు సాధించి సత్తా చాటిన జయ విద్యార్థులు




**కోదాడ ఫిబ్రవరి 22(నవభూమి ప్రతినిధి)** చుక్కా లక్ష్మీభాయ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్ర ర్యాంకుల ను జయ పాఠశాల విద్యార్థులు సాధించి సత్తా చాటారు అని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు. శనివారం పట్టణంలోని జయ పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తూ మాట్లాడారు.ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య సతీమణి చుక్కా లక్ష్మీబాయమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన చుక్కా లక్ష్మీబాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జయ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అన్ని తరగతులలో 1.4,6 ర్యాంకులతోపాటు 50 లోపు 20 ర్యాంకులు, 100 లోపు 45 ర్యాంకులు సాధించారు.5వ తరగతి నుండి స్టేట్ 1వ ర్యాంక్ పి కీర్తి,6వ తరగతి నుండి స్టేట్ 6వ ర్యాంక్ ఎస్కి జాహిద్,9వ తరగతి నుండి స్టేట్ 4వ ర్యాంక్ పి వికాస్,10వ తరగతి నుండి స్టేట్ 6వ ర్యాంక్ సిహెచ్ అక్షయ్ సాధించారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, సహకరించిన అధ్యాపకులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణులు అభినందించారు.

## విద్యతో ఉజ్వల భవిష్యత్తు

### మున్సిపల్ కమిషనర్ అంజిరెడ్డి




సంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొన్న కళాశాల విద్యార్థులు




విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ అంజిరెడ్డి

**భూదాన్‌పోచంపల్లి నవభూమి** విద్యలో రాణించడం ద్వారానే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ అంజిరెడ్డి అన్నారు.పురపాలక కేంద్రంలో శనివారం స్థానిక జీవీ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే, వార్షికోత్సవ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభా ఘనపరచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలతో వైపు దృష్టి సారించాలని వారన్నారు. అన్నారు. భవిష్యత్తు మార్గదర్శకం చేసుకునేందుకు విద్య ఒక్కటే మార్గమని అందులో ఉత్తమంగా రాణించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ఉత్సవాలు అలరించాయి ఈ కార్యక్రమంలో. ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ హరిప్రసాద్, అధ్యాపకులు తులసి ,వెంకటేశ్వర్లు, శివశంకర్ ,సాయి వర్ధన్, వెంకటేష్ ,సంతోష్ కుమార్, వెంకట్ రెడ్డి, చందన, శ్రీదేవి, మంజుల, పర్వీన్, అధ్యాపకేతర బృందం ప్రవీణ్ కుమార్, రాజేష్, లక్ష్మీ, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ కవలల దినోత్సవం

◆ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ







**కోదాడ ఫిబ్రవరి 22(నవభూమి ప్రతినిధి)** పట్టణంలోని కట్ట సాయి భవాని మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కవల పిల్లల అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రి పంపిణీ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చలిగంటి రామారావు, కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రపంచ కవల పిల్లల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. మార్చి రెండవ తారీకు కూడా పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి 120 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయబోతున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట సాయి భవాని మెమోరియల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ స్వరూప రాణి, జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, కవల పిల్లల తల్లిదండ్రులు రామారావు, సత్యనారాయణ చారి, అహమద్, చంద్రకాంత్ స్వామి, సురేష్, గోపవరపు మహేష్, చల్లా నటరాజ్, శరత్ కుమార్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యం సాధ్యం

◆ సినీ నటుడు జెసి ప్రదీప్ ◆ యువత ఉద్దేశించి మాట్లాడుతున్న సినీ నటుడు జేసీ ప్రదీప్






**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 22** జీవితంలో ఉన్నత స్థానాలు సాధించాలంటే ఆలోచన మార్పు, తమపై తాము ఆత్మవిశ్వాసం పొందినప్పుడే సాధ్యమవుతుందని సినీ నటుడు జేసి ప్రదీప్ అన్నారు. పురపాలక కేంద్రంలో శనివారం స్థానిక టూరిజం పార్కులు జెసిఐ వాకర్ టౌన్ ఆధ్వర్యంలో ఓరియంటేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తమ జీవితంలో ఎంతో ఉన్నతంగా ఎదగాలని ఆలోచనలు ఉంటాయని ఆయన తెలిపారు. వాటిని జీవితాన్ని ఉన్నత లక్ష్యాల వైపు సాగాలంటే ఆత్మవిశ్వాసం ఎదగాలను తపన తోని సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. నీపై నీ నమ్మకాన్ని ఎల్లవేళలా కొనసాగించినప్పుడు నువ్వు అనుకున్న లక్ష్యం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. కాగ జెసిఐ సంస్థ ద్వారా ఇప్పటికీ ఎన్నో లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకొచ్చింది ఈ సంస్థని వారు తెలిపారు. ఈ సంస్థ ద్వారా యువత తమ జీవితంలో మార్పు తీసుకురావడానికి ప్రతినిత్యం అనుసరించే విధంగా ఎంతోమంది దోహదపడతారని వారి ద్వారా పరిచయాలతో పాటు తన వ్యాపార అభివృద్ధిలో లక్ష్యాలు ఈ సంస్థ ముందుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, జెసి ఐ జి సి ఆఫీసర్ రామకృష్ణ ,జోన్ కోఆర్డినేటర్ గాయత్రి శివకుమార్, జెసి మనీష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# మహాశివరాత్రి జాతరకు భారీ బందోబస్తు: ఎస్పీ

**మేళ్లచెర్వు, నవభూమి :**మహాశివరాత్రి జాతరకు 600మంది పోలీస్ సిబ్బందితో భారీబందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ సనప్రీతసింగ్ తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ నెల 26 నుంచి నిర్వహించే జాతర ఏర్పాట్లను పరిశీలించారు. 65 సీసీకెమెరాలతో 24 గంటలు నిరంతరాయంగా జాతరను పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఆలయ భద్రతకు ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటామన్నారు. జాతర పరిసర ప్రాంతాలు, ప్రభలు నిర్వహించే స్థలం, ఎద్దుల పందేల కోర్టును ఆయన సందర్శించారు. ఆలయంలో క్యూలైన్ల ఏర్పాట్లను పరిశీలించి వృద్ధులకు, గర్భిణులకు ప్రత్యేకదర్శన సౌకర్యం కల్పించాలని ఆలయ సిబ్బందికి సూచించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజల్లో ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి, శేషవస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో కోదాడ సీఐ రజితారెడ్డి, స్పెషల్ బ్రాంచి ఇనస్పెక్టర్ నాగభూషణం, ఎస్ఐ పరమేష్, ఆలయ కమిటీ చైర్మన శాగంరెడ్డి శంభిరెడ్డి, ఈవో కొండారెడ్డి, ఆలయ అర్చకులు ధనుంజయశర్మ, కొంకపాక సాయికుమార్, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.సిబ్బందికి అభినందనలు.దురాజ్‌పల్లి శ్రీలింగమంతులస్వామి జాతరలో విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి ఎస్పీ సనప్రీతసింగ్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, నేరాలు, ప్రమాదాలు జరుగకుండా పోలీసులు కృషి చేశారని పేర్కొన్నారు. పోలీస్ శాఖకు, యంత్రాంగానికి సహకరించి న భక్తులకు, ప్రజలకు, ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న చింతల యువసేన నాయకులు





**భూదాన్ పోచంపల్లి నవభూమి** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా చింతల యువసేన ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకింది కిరణ్, రఘునందన్, గోదాసు అనిల్, నోముల ఉపేందర్ రెడ్డి, కొయ్యడ కిరణ్, సుంకరి రమేష్, భీమగోని క్రాంతి, రావుల దుర్గ ,గోదాసు సాయి, సంజయ్, ప్రవీణ్, బన్నీ, తదితరులు ఉన్నారు.

# జీలకరకుంట తండాలో సేవాలాల్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి చీఫ్ శంకర్ నాయక్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 22:-** దామరచర్ల మండలం జిలకరకుంట తండాలో నిర్వహించిన గిరిజన ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ డిసిసి అధ్యక్షులు కె.శంకర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డి.స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్,గ్రామస్థులతో కలసి సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..





# విద్యాతోపాటు యువత క్రీడల్లో రాణించాలి

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 22:-** గత 3రోజుల నుండి ఎన్వీఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 14, 17 కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఫైనల్ కబడ్డీ పోటీలు శస్త్ర స్కూల్, చైతన్య స్కూల్ రెండు స్కూల్ మధ్య ఆడారు. ఫైనల్ ఆటలకు ముఖ్య అతిథి ఎన్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఫైనల్ మ్యాచ్ తిలకించారు.అంతరం ఎన్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వంతో పాటు స్నేహ భవాని పెంపొందిస్తాయన్నారు. నేటి యువతరం సెల్ఫోన్లో మునుగుతూ శారీరక దృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని కలిగించే పనులకు దూరమవుతున్నారని , సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ స్నేహభావాన్ని పెంపొందించి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. ప్రైవేటు స్కూల్ యాజమాన్యం చదువులతో పాటు క్రీడలను ప్రోత్సహించాలని కోరారు.ఫైనల్ అనంతరం ఎన్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్ రెడ్డి అండర్ – 14 విన్నర్ కప్ బహుమతి శస్త్ర స్కూల్ అండర్ – 17 మొదటి బహుమతి, రెండో బహుమతి హౌజింగ్ బోర్డు చైతన్య స్కూల్లకు, మొదటి బహుమతి రూ.10వేలు నగదు కప్పు, రెండో బహుమతి రూ.6వేలు కప్పు అందజేశారు.బెస్ట్ రైడర్ గా గౌతం సాయి చైతన్య స్కూల్, బెస్ట్ డిఫెండర్ లోకేష్, శస్త్ర స్కూల్ వారిద్దరికీ షీల్డు, నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో 14,.15, 17 వార్డు కౌన్సిలర్స్ రామకృష్ణ, రుణాల్రెడ్డి, రవినాయక్, శస్త్ర స్కూల్ చైతన్య స్కూల్స్ కరస్పాండెంట్స్ నర్సిరెడ్డి ,శ్రీధర్ రెడ్డి, శరత్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి నాగునాయక్, క్లియో గ్రౌండ్ చైర్మన్ రామకృష్ణ, గుడిపాటికృష్ణ,దాసరి భీమేష్, ఆర్గనైజర్స్ భాను ప్రకాష్, రాఘవ, నవీన్, సాయి, వేణు, రామకృష్ణ, సన్నీ, ఉపేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ ఆధ్యాపక గొంతుకగా ఉన్నా

# మళ్లీ అవకాశం ఇస్తే గొంతుకగా ఉంటా

- అమెరికాకు కూతురు డెలివరికి వెళ్ళా..
  ప్రత్యర్థులు విలాస యాత్ర అనడం విడ్డూరం
- ఎమ్మెల్సీ అభ్యర్థి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 22:-** ఉపాధ్యాయ అధ్యాపక గొంతుకగా ఆరేళ్లున్న మరోసారి అవకాశం ఇస్తే గొంతుకగా ఉంటానని ఎమ్మెల్సీ అభ్యర్థి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని పలు ప్రవేటు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఓటును అభ్యర్థించారు అనంతరం యూటీఎఫ్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరిగే పోలింగ్లో సీరియల్ నెంబర్ నాలుగులో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. 30 శాతం ఫిట్మెంటుతో పిఆర్సి సాధనలో కృషి ఉందని కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ పిఆర్సి ప్రకారం 30 శాతం వేతనాలు పెంచడానికి ప్రత్యేకంగా కృషి చేసినట్లు తెలిపారు. ప్రమోషన్స్ కు టెట్ సమస్య ప్రధాన అడ్డంకిగా ఉన్న స్థితిలో ఢిల్లీకి వెళ్లి ఎన్సిటిఈ చైర్మన్, సెక్రటరీతో మాట్లాడి పరిష్కరించినట్లు తెలిపారు. సీఎంతో మాట్లాడటం వల్లనే బదిలీలు, పదోన్నతులు ప్రక్రియ వేగంగా పూర్తి చేశామని, గిరిజన సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేయించానని తెలిపారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు 2020 పిఆర్సి, సెలవులు మంజూరు, బదిలీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశానని ఐదు రకాల గురుకులాలలో బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ జారీ చేయించి పూర్తి చేయించినట్లు తెలిపారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు రెండుసార్లు జీతం పెంపు, మూడు సార్లు బదిలీలు ఎండాకాలం జీతం, ఆటో రెన్యువల్ ఎమ్మెల్సీ ఓటు హక్కు సాధించడంలో ఎంతో కృషి చేసినట్లు చెప్పారు. జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్స్ బదిలీలు కాంటాక్ట్ లెక్చర్ల సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించినట్లు తెలిపారు. సిబిఎస్ రద్దు కొరకు శాసనమండలిలో మాట్లాడానని బయట కూడా అనేక పోరాటాలు చేశానని చెప్పారు. 2019 నుండి2022 వరకు ఎమ్మెల్సీ అభివృద్ధి నిధుల కింద వచ్చిన 9 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించామన్నారు. 2023 డీఎస్సీ ఉపాధ్యాయులతో సహా సెప్టెంబర్ 2004 నుండి ఉద్యోగాల్లోకి వచ్చిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉద్యోగులకు క్రీడలు సిపిఎస్ రద్దు చేయించి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేసేలా కృషి చేస్తానన్నారు. మండల, ఉప విద్యాధికారులు డైట్, జూనియర్ లెక్చరర్ పోస్టులలో ప్రమోషన్స్ అమలు చేయించాలని, ఐదు రకాల గురుకులాల సమయం మార్పిడి, హెల్త్ కార్డులు, డిప్యూటీ వార్డెన్ పోస్టుల మంజూరి, 010 ద్వారా జీతాల చెల్లింపు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుకు 010 ద్వారా జీతాలు, హెల్త్ కార్డులు, ప్రమోషన్స్ ఇప్పించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే, కేర్ టేకర్ పోస్టు మంజూరి, హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత సాధించాలని కోరారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పండిట్ పీఈటి పోస్టుల ఆప్ గ్రేడేషన్, సిఆర్టి లకు మినిమం బేసిక్ పే, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయాలన్నారు. జూనియర్ కళాశాలకు నిర్వహణ గ్రాంట్ మంజూరి ఇతర సమస్యల పరిష్కారానికి శాసనమండలిలో పోరాడుతానన్నారు. డిగ్రీ, పాలిటెక్నిక్ అధ్యాపకులకు ఏడవ కేంద్ర ప్రభుత్వ పిఆర్సి ఏరియర్స్ ఇప్పించుటకు, యూనివర్సిటీ అధ్యాపకుల రెగ్యులర్ చేయుటకు గ్రాంట్ పెంపు, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చుటకు కృషి చేస్తానన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు పిఎఫ్ అమలు, హెల్త్ స్కీము రిటైర్మెంట్ సందర్భంలో చెల్లింపు, అర్హులైన వారికి ప్రభుత్వ గృహ నిర్మాణంలో అవకాశం కల్పించేందుకు తమ వంతు పాత్ర పోషిస్తాన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నాగమణి , జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి , సీనియర్ నాయకులు గెజిటెడ్ హెచ్ఎం ఏ.కరుణాకర్రెడ్డి, జిల్లా కార్యదర్శులు మోర్తల శ్రీనివాస రెడ్డి ,చిన్న వెంకన్న, గుండా వేదశ్రీ, మిర్యాలగూడ, వేములపల్లి అధ్యక్ష, కార్యదర్శులు దాసరి ప్రభాకర్ బైరం బాలరాజు, మాలోతు నాగేష్ నాయక్, కోడి రెక్క జయరాజు, సాజిద్అలీ, పులి సత్యనారాయణ, సీనియర్ నాయకులు డి.వెంకట్రెడ్డి, దామరచర్ల అధ్యక్ష, కార్యదర్శులు భూక్య శ్రీనివాసరావు, చెల్క పల్లి శ్యామ్ కుమార్ ,నిడమనూరు ప్రధాన కార్యదర్శి లింగంపల్లి అంజయ్య, త్రిపురారం అధ్యక్షులు కట్ల మధుసూదన్ పాల్గొన్నారు.

